# అభిమానం లేని మనిషి

శ్రీవేటు నాగమణి

బస్సు బయలుదేరడానికి రెడీగా వుంది.

అప్పుడు సరిగ్గా ఆఖరు క్షణంలో బస్సు ఎక్కాడు రాఘవ.

మీ సీటు నెంబరు ఇరవై మూడు.... అక్కడ అంటున్న కండక్టర్ మాటలకు, నా ప్రక్కనే ఖాళీవున్న సీటుతో పాటు నా వంక చూసి ఉలిక్కిపడ్డాడు రాఘవ.

అతని మొహం క్షణంలో వివర్ణమైంది. మరోసారి మరోసారి అయితే బస్సు దిగిపోయి మరో బస్సులో వచ్చేవాడు కాం. ఆ బస్సు తప్పితే మరో ఆరుగంటలవరకు బస్సులేదు.

పాలిపోయిన మొహంతో మెల్లిగావచ్చి నా ప్రక్కనే కూర్చున్నాడు. పేపర్ చాటు చేసుకొని, అతణ్ణి గమనించసాగాను.

ఐదు నిమిషాల పాటు, రాఘవ నన్ను పలకరిస్తాడేమోనని ఎదురుచూసాను. మనసులో ఏ మూలో, నా అంచనా తప్పని తెలుస్తూనే వుంది. బస్సు నగర సరిహద్దు దాటింది.

రాఘవ పలకరించలేదు. స్తబ్దుగా కూర్చున్నాడు.

"బావున్నావా రాఘవా!" అన్నాను నవ్వుతూ.

"ఊఁ.... మీరు.... బావున్నారా?" అడిగాడు.

ఎక్కడికి బయలుదేరావ్? అని అడగాలనుకున్నాను. కాని అడగలేదు.

"మీ నాన్నగారూ, అమ్మగారూ కులాసా!" అన్నాను.

"ఆఁ...." ముక్తసరిగా జవాబిచ్చాడు.

"అరుణ.... పెళ్ళయింది కదూ! ఎక్కడ వుంటోంది?"

"కాకినాడలో" అన్నాడు.

"నువ్వు.... నువ్వు పెళ్ళి చేసుకున్నావా?"

నా మాటలకు చివ్వున తలెత్తి చూసాడు.

నేను అర్థంఅయినట్టుగా మొహం తిప్పేసుకున్నాను.

బస్సులో చదువుకుందామనుకున్నాడేమో! రాఘవ చేతిలో పేపర్‌తోపాటు జనరల్ నాలెడ్జి పుస్తకం కూడా వుంది.

అంటే—

యింకా—

ఎందుకో నా మనసులో ఏమూలో సంతృప్తి లాంటి భావం కదిలింది పెదవులమీద చిరునవ్వు విరిసింది. ఆ క్షణంలో నా స్థానంలో ఎవరున్నా అలాగే అనుకుంటారేమొ!

రాఘవ నేను కలిసి ఆడుకొని, కలిసి చదువుకోలేదు. కనీసం ఒకేఊళ్ళో, పెరగలేదు. రాఘవ బి. ఏ ఫైనలియర్లో వుండగా మా పక్కింటి బామ్మ గారింట్లోని మేడమీది గదిలో అద్దెకు దిగాడు. మేడమీద అప్పుడప్పుడు కన్పించేవాడు.

ఆ రోజు.... బట్టలు ఆరేస్తూ మేడమీద వున్నాను నేను

"హలో.... ఏమండి ..... మిమ్మల్నే...." ఎవరో పిలవడంతో తలతిప్పి చూసాను

"మంచినీళ్ళు అయిపోయాయి బామ్మగారు లేరు అడుగుదామంటే ప్లీజ్...." అన్నాడు

తమ్ముడిచేత మంచినీళ్ళు పంపించాను. ఆ మర్నాడు మేడమీద కనపడి "థ్యాంక్స్" అన్నాడు. నేను కళ్ళెత్తి చూసాను.

"మీరు నవ్వితే చూడాలని వుంది" అన్నాడు.

నేను నవ్వలేదు. క్రిందికి వచ్చేసాను.

"నేనంటే కోపంలా వుంది నేను జులాయి వెధవనుకాదండి. చాలామంచివాడిని" అన్నాడు మర్నాడు తనకుతానేసర్టిఫికెట్ యిచ్చుకుంటూ.

"ఏ విషయం ఎవరూ అన్లేదే." అన్నాను.

"మరి.... మీరలా వుంటే—"

"ఎలా...." కోపంగా అడిగాను.

"కో.... కోపంగా."

"మీరు మంచివారయినప్పుడు మీమీద నాకు కోపం ఎందుకుంటుంది? నాకు కోపంవుంటే మీరు మంచివారెలా అవుతారూ?"

"మీరు చాలా బాగా మాట్లాడతారండీ." అన్నాడు ఏడ్వలేక నవ్వుతూ.

"థాంక్స్...." అంటూ వచ్చాను.

అలా చాలాసార్లు నాతో స్నేహం పెంచుకోవాలని చూశాడు రాఘవ. నేనే దూరంగా వుంటూ వచ్చాను. కాని, రానురాను అతని అమాయకత్వం నిండిన మాటలు వింటుంటే— 'ఛ! ఇతడిమీద కోపం ఎందుకు?' అనుకున్నాను.

మా పరిచయం స్నేహంగా, ఆ తరువాత ప్రేమలా మారడానికి ఆరునెలలు పట్టింది.

ఓరోజు....

బామ్మగారు లేనప్పుడు వాళ్ళ గదికెళ్ళిన నన్ను, రెండుచేతులతో చుట్టేసి, పెదవులమీద ముద్దు పెట్టుకున్నాడు.

"ఇదేమిటి రాఘవా! పెళ్ళయేవరకు నాకు ఇలాంటివి ఇష్టం వుండదు" అన్నాను చిరాకు పడుతూ.

చిన్నబుచ్చుకున్నాడు. 'సారి' చెప్పాడు.

ఎలాగయితేనేం మా యిద్దరి విషయం పెద్దవాళ్ళకి తెలిసింది.

"మావాడికి పాతిక వేలయినా కట్నం ఇవ్వాలి" అంది రాఘవ తల్లి.

నాన్న భయంగా, దిగులుగా చూశాడు.


"రేపు కలెక్టరవుతాడు. కాకపోయినా మంచి ఉద్యోగం వస్తుంది" అంది.

అంత ఇచ్చుకోలేదు నాన్న రాఘవ తల్లికి

---

తానుచెప్పేది మరేంలేనట్టు నేను తిరిగి వచ్చేశాను రాఘవ మనసేవిఁటో అర్థమయింది. అదృష్టవశాత్తు నాన్నకు ట్రాన్స్‌ఫర్ కావడంతో ఊరు మారిపోయింది. పైసా కట్నంలేకుండా నా పెళ్ళి చంద్రంతో జరిగిపోయింది చంద్రం ఓకంపెనీలో మేనేజరు పదహారువందలజీతం.

---





నూతన యవ్వనం పొందండి.

జీవితసుఖములేనివారు,నరములబలహీనతధాతు బలహీనతలనుతొలగించుకొనిసర్వవిధములశక్తిని వృద్ధిచేసికొనియవ్వనసంతోషములతోఆనందమ నుభవించవచ్చును.ఇతరచికిత్సలవలనప్రయోజన ముపొందకవిసుగుచెందినవారుసర్వవిధములసం పూర్ణసుఖముపొందుచున్నారు.దీర్ఘరోగములకుచర్మవ్యాధుల కు.సెక్సుబలహీనతలకుజయప్రదంగాచికిత్సచేయుటలోప్రసిద్ధి పొందినసెక్సుస్పెషలిస్టు.

కవిరాజ్ డా॥ డి.హనుమంతరావు, L.I.M.S.

మహంకాళీవీధి.సికింద్రాబాదు.

సంప్రదించువేళలు:ఉదయం8నుండి12వరకు,మరియుపగలు3నుండి రాత్రి7వరకు.ఆదివారంఉదయం8నుండి12వరకు.

సలహాఫీజు:రూ॥10లు.మందులచార్జీలుప్రత్యేకం.

ప్రతినెల 4.5 తేదీల్లో విశాఖపట్టణంహోటల్ఊటీ. డాబాగార్డెన్స్‌లో క్యాంపుకలదు.

B.P.రావు

భారత సుప్రీంకోర్టు తీర్పుననుసరించి నిర్వహింపబడు సాహిత్య పోటీ

# రు. 12,000 లు గెలవండి!

అల్ కరెక్టుకు రు. 10,000 లు          ఒక తప్పుకు రు. 2,000 లు

ఎంట్రీ ఫీజు: ఎంట్రీ ఒక్కంటికి రు. 2-00 లు మాత్రమే

## మీ ఎంట్రీలు అందవలసిన ఆఖరు తేది 4-1-82

ఆధారవాక్యాలు:

1. ఇది ప్రజాస్వామ్యం. అన్యాయాన్ని బలపర్చ/ఎదురించకూడదు.
2. పురుషజాతి అభివృద్ధికి/అథోగతికి మూలకారణం స్త్రీ.
3. స్త్రీల మాటలు/మాయలు మగవారికి దుర్గమములు.
4. చదువు సానుభూతిని/సమయస్ఫూర్తిని వృద్ధిచేస్తుందంటారు.
5. ఎన్నివున్నా/అన్నీవున్నా అదృష్టం లేకుంటే జీవితం గాడితప్పిపోతుంది.
6. జీవితంలో స్త్రీ ఒకరికి/ఒకసారి హృదయార్పణ చేస్తుంది.
7. ఆధునిక సాంఘిక వ్యవస్థ నిలబడటానికి/నిర్మాణానికి డబ్బే పునాది.

నిబంధనలు: 1. మీరు కోరుతున్న పదములు వరుసగా వ్రాసి క్రాస్‌చేయని I. P. O. గాని, M.O. రశీదుగాని జతపరచి పంపండి. 2. M. O. రశీదులేని ఎంట్రీలు, ముగింపు దాటిన తరువాతచేరు ఎంట్రీలు పోటీకి తీసుకోబడవు. 3. రచయిత(త్రి) తమ రచన లలో వాడిన పదమే సరి అయినది. తెలుగు పుస్తకములనుండి సేకరించిన ఈ వాక్య ములు, రచనలు, రచయిత(త్రి)ల పేర్లు ఫలితాలతోపాటు ప్రకటించబడును. కావలసినవారు 35 పైసల స్వంత అడ్రసుగల కవరు జతపరచి పంపండి. 4. మేనేజిమెంటువారిదే తుది నిర్ణయం. 5. మీ ఎంట్రీలు, M. O.లు ఈ దిగువ అడ్రసుకే పంపండి.

**M/s. GOLDEN WORDS, MANDAPETA-533 308.**

MAP|GW|812.

నచ్చచెప్పలేదు. పైగా ముప్పై పాతిక వేలు ఇవ్వలేనివాడు కూతురి పెళ్ళి ఎలా అవుతుందని నిలేశాడు.

నేను వెళ్ళి అడిగాను రాఘవ ఒంటరిగా వున్నప్పుడు.

"నువ్వంటే నాకిష్టం. డబ్బంటే మరీ ఇష్టం" అన్నాడు.

తాను చెప్పేది మరేం లేనట్టు నేను తిరిగి వచ్చేశాను. రాఘవ మనసేమిటో అర్థమయింది. అదృష్టవశాత్తు నాన్నకు ట్రాన్స్‌ఫర్ కావడంతో ఊరు మారిపోయింది.

పైసా కట్నంలేకుండా నా పెళ్ళి చంద్రంతో జరిగిపోయింది. చంద్రం ఓ కంపెనీలో మేనేజరు. పదహారువందల జీతం. జీవితం హాయిగా సాగిపోతోంది. మూడేళ్ళు గడచి పోయాయి.

బస్సు కుదుపుతో ఆగింది.

రాఘవ చదువుకుంటున్నాడు.

'ఇంటర్వ్యూకెళుతున్నావా?' అని అడగలేక పోయాను.

* * *

ఆ రోజు—

చంద్రం ఆఫీసునుండే సినిమాకు వెడదా మని కంపెనీ కారు పంపించాడు యింటికి. ఆఫీసులో ఏదో అర్జంటు పని వుందిట.

నేను వెళ్ళేసరికి చంద్రం కంపెనీ డైరెక్టర్స్‌తో వున్నాడు. ఓ క్లర్కు పోస్టు ఖాళీగా వుందిట! ఇంటర్వ్యూ చంద్రం తీసుకుంటున్నాడు.

నేను వెళ్ళిన పావుగంటలో అయిపోయింది.

చంద్రం బయటికి వచ్చాడు.

కారులో కూర్చున్న చంద్రం చెప్పాడు— "జయా! అదిగో.... అటుపక్క నిలబడ్డాడు చూడు. అతను ఇంటర్వ్యూలో దాదాపు నా కాళ్ళు పట్టుకునేంత పనిచేశాడు. బి.ఏ. ప్యాసయి నాలుగేళ్ళవుతోందిట! చాలా పేద వాళ్ళని".

నేను కిటికీలోనుండి చూశాను.

రాఘవ ఆత్రుతగా చూస్తున్నాడు. అతడి మొహంలో సిగ్గు, అభిమానం ఏ మాత్రం కదలడంలేదు.

"మరి.... ఏమైంది?" అన్నాను.

"మరో మంచి క్వాలిఫైడ్ కాండిడేట్‌కు వచ్చింది" అన్నాడు కారును వేగంగా పరిగెత్తిస్తూ.